కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం



సూర్యాపేట : నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు నాయకులు


సూర్యాపేట : ర్యాలీలో పాల్గొన్న వామపక్ష పార్టీలు, వివిధ సంఘాల నాయకులు

సూర్యాపేట : కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ కార్మిక హక్కులను కాలరాస్తున్నారని, ఆ ప్రభుత్వానికి గద్దె దించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు ఆశావర్కర్లు, టైలరింగ్ యూనియన్, రిక్షా కార్మికులు, సివిల్ హమాలీ యూనియన్, యువజన సంఘం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల కారణంగా, పేదరికం, అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరిగాయన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు కార్మిక కోడ్లను అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ప్రాంతీయ అధ్యక్షుడు దంతాల రాంబాబు, ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, నాయకులు పెండ్ర కృష్ణ, దీకొండ శ్రీనివాస్, యూత్ నాయకులు ఎడెల్లి శ్రీకాంత్, బూర సైదులు, పూస్నం రమేష్, దీకొండ రవి, వాడపల్లి వెంకన్న, ఆశావర్కర్లు కవిత, అరుణ, హుస్సేన్, గోవర్ధనమ్మ, రాధ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

లేబర్‌కోడ్లను రద్దు చేసేంత వరకు పోరాటాలు

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్‌కోడ్లకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం పట్టణంలో ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని నల్లాలబావి, వాణిజ్య భవన్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. మోదీ ప్రభుత్వం తెచ్చిన లేబర్‌కోడ్‌లు రద్దు చేసేంత వరకు సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఇఫ్టూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ, టీయూసీఐ జిల్లా కార్యదర్శి గొడ్డలి నర్సన్న, ఎం.రాంబాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జునరెడ్డి, రైతు సంఘాల కన్వీనర్ ఎం.డేవిడ్‌కుమార్, కోట గోపి, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, మద్దెల జ్యోతి, దనియాకుల శ్రీకాంత్, సట్టు యాదగిరి, బొలిశెట్టి భాస్కరమ్మ, ఎల్గూరి గోవింద్, పాముల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించాలి

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఇమాంపేట కేజీబీవీ వద్ద సార్వత్రిక సమ్మెలో భాగంగా స్కూల్ గేట్ ఎదుట సమస్యలతో కూడిన ప్లకార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, నాన్‌టీచింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గీత, జానిబేగం పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి

నాగారం : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకొని, కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను విడనాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సీపీఎం, సీఐటీయూ తదితర సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతుల మల్లయ్య, పార్టీ మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, సీఐటీయూ మండల నాయకులు గుడిపురి వెంకటేశ్వర్లు, కార్మికులు మల్లేపాక సోమయ్య, ఎల్క సైదులు, వంగాల శేఖర్, పాపయ్య, సుధాకర్, వెంకన్న, గోపాల్, హుస్సేన్, యాదగిరి, జాన్, ధనుంజయ్, ఆయా కార్మిక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం పట్టణంలో కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, జి.ఉప్పలయ్య, కడెం లింగయ్య, కడారు లింగయ్య, లక్ష్మి, సోమయ్య, అబ్రహాం, శ్రీను, సుధాకర్, ఎల్లమ్మ, పి.కిరణ్, యాదగిరి, భిక్షం ఉన్నారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

అర్వపల్లి : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం అర్వపల్లిలోని హైవేపై సీపీఎం, ఏఐకేఎంఎస్, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఈదురు వీరపాపయ్య, మచ్చ నర్సయ్య, కొమ్ము విజయ్, మాగి లింగయ్య, కొప్పోజు సరోజ, ఎల్లెంల అవిలయ్య, రాజయ్య, ధర్మాజీ, శిగ శ్రీను, సోమయ్య, నర్సయ్య, కార్మికులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె మండలంలో బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఈ సమ్మెలో పలు సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. నాలుగు లేబర్‌కోడ్లను రద్దు చేయాలని, జీవో నంబర్ 51ని రద్దుచేసి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.

మద్దిరాల : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక, కర్షక వ్యతిరేక నాలుగు లేబర్‌కోడ్లను వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోట గోపి, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగెల్లి రామనర్సయ్య అన్నారు. బుధవారం కార్మికుల దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పోలోజు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కల్లెపల్లి భాస్కర్, ఆయా సంఘాల నాయకులు బందు క్రిష్ణయ్య, దీకొండ ఉపేందర్, మల్లారెడ్డి, మరికంటి ఉపేందర్, కిరణ్, సంతోష్, కార్తిక్, కన్న వీరన్న పాల్గొన్నారు.

కేంద్రం నిరంకుశ విధానాలను విడనాడాలి

తుంగతుర్తి : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు గుగులోతు రాజారాం నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అన్ని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పల్లా సుదర్శన్, ఏఐటీయూసీ నాయకులు బొంకురి శ్యాంసుందర్, రామస్వామి, ఓరుగంటి అంతయ్య, గడ్డం ఎల్లయ్య, ముత్తయ్య, హమాలీ నాయకులు, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు, పంచాయతీ సిబ్బంది, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని పలువురు నాయకులు అన్నారు. బుధవారం కార్మికుల హక్కుల సాధన కోసం దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని సూర్యాపేట-మిర్యాలగూడ ప్రధాన రహదారిపై సీఐటీయూ, వ్యవసాయ కార్మిక, రైతు సంఘం, మధ్యాహ్న భోజన కార్మిక, భవన నిర్మాణ, హమాలీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్, గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మద్ది అంజిబాబు, ఇ రాములు, గోపాల్‌రెడ్డి, జాను, నాగరాజు, శ్రావణి, అమ్మని, రజిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ యోచనను విరమించుకోవాలి

సూర్యాపేట అర్బన్ : భారతీయ జీవిత బీమా సంస్థ ప్రైవేటీకరణ యోచనను విరమించుకోవాలని సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎల్ఐసీ కార్యాలయం వద్ద ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఏజెన్సీ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా మద్దతు ప్రకటించగా, సీఐటీయూ జిల్లా కమిటీ పక్షాన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సూర్యాపేట ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.మోహన్‌సింగ్, డి.ప్రభాకర్, కోశాధికారి నరేష్‌కుమార్, సహాయ కార్యదర్శి మచ్చ సంజీవయ్య, చాంద్‌పాషా, ఎల్లేష్‌కుమార్, శంకర్ పాల్గొన్నారు.

నూతనకల్ : కార్మికుల హక్కుల సాధన కోసం మండల కేంద్రంలో బుధవారం సార్వత్రిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై ఐఎఫ్‌టీయూ, ఏఐకేఎంఎస్, సీఐటీయూ, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె బాబుజానీ, సీఐటీయూ నాయకులు బొజ్జ శ్రీను, ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సీపీఎం కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, లింగయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

చివ్వెంల : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వేల్పుల వెంకన్న, ఖమ్మంపాటి అంతయ్య, సీపీఎం మండల కార్యదర్శి ఇట్టమళ్ల స్టాలిన్, సులేమాన్ పాల్గొన్నారు.


సూర్యాపేట అర్బన్ : సమ్మెలో మాట్లాడుతున్న రాంబాబు


ఆత్మకూర్(ఎస్) : నెమ్మికల్‌లో పారిశుద్ధ్య కార్మికులు


పెన్‌పహాడ్ : ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు


చివ్వెంల : ఎస్‌బీఐ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులు


అర్వపల్లిలో రాస్తారోకో చేస్తున్న వివిధ సంఘాల నాయకులు


నాగారం : ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు


తిరుమలగిరి : సమ్మెలో పాల్గొన్న నాయకులు


తుంగతుర్తిలో..


మద్దిరాలలో..

క్లుప్తంగా

ఘనంగా సాయిపల్లకి సేవ ఊరేగింపు


పల్లకిసేవ ఊరేగింపు చేస్తున్న భక్తులు

తుంగతుర్తి : మండల కేంద్రంలో శ్రీ షిరిడి సాయిబాబా మందిరం ఆధ్వర్యంలో గురుపౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకొని సాయి పల్లకి సేవ ఊరేగింపు బుధవారం ఘనంగా నిర్వహించారు. పల్లకీ సేవ శోభయాత్రకు మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బాలాజీ భారతి, అర్చకులు గుగ్గిళ్లరామాచార్యులు, గిరి, శంకర్, ఉమేష్, మహిళా భక్తులు పాల్గొన్నారు.

విరాళం అందజేత


నగదు అందజేస్తున్న పిచ్చమ్మ

పెన్‌పహాడ్ : మండలంలోని చెట్లముకుందాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాల నిర్మాణానికి గ్రామానికి చెందిన అంజనపల్లి జానయ్య జ్ఞాపకార్థం కుమార్తె శైలజ రూ.లక్ష నగదు తన తల్లి అంజనపల్లి పిచ్చమ్మ చేతుల మీదుగా బుధవారం కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వంగాల సుకుమార్ ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డారు. దీంతో అర్వపల్లిలోని విజ్ఞాన్ హైస్కూల్ 2007-2008 పదోతరగతి విద్యార్థులు తోటి స్నేహితుడు సుకుమార్ కుటుంబానికి బుధవారం రూ.12వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గోపి, నరేష్, సంపత్, శ్రీధర్, ఉదయ్, సతీష్, శేఖర్, నసీర్, వేణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సీజ్ చేయాలి


ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

చివ్వెంల : మండలంలోని బీబీగూడెం గ్రామ శివారులో గల శ్రీచైతన్య పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని బుధవారం పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్‌తో బోధనలు జరుపకున్నా పుస్తకాలు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా కేంద్రంతో పాటు, మండలంలోని శ్రీచైతన్య పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని, లేని యెడల డీఈఓ ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బారి అశోక్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అఖిల్, నిద్ర సంపత్, కోల కర్ణాకర్, శ్రీకాంత్, చింత నవీన్, అంజి, గోపి ఉన్నారు.

రోడ్డు పనులు ప్రారంభించాలి


పొర్లుదండాలు చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి : మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు పనులకు సంబంధించిన టెండర్లు పూర్తి చేసినా నేటికీ పనులు ప్రారంభించడంలేదని, వెంటనే ఆ పనులు చేపట్టాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డుపై బీఆర్ఎస్ నాయకులు పొర్లు దండాలు పెడుతూ వినూత్న రీతిలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.3.50కోట్లతో రోడ్డు వెడల్పు, సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసేవిధంగా నిధులు మంజూరు చేసి టెండర్ పూర్తి చేసి శంకుస్థాపన చేశామని, తదనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం, అధికారులు స్పందించి పనులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో గుండగాని రాములుగౌడ్, గోపగాని రమేష్, కడారి దాసు, వీరయ్య, యాదగిరి, నాగయ్య, వీరోజీ, రాములు నాయక్, రాములు, సోమేశ్, రవికుమార్, వెంకన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

పెన్షన్‌దారుల గర్జనను విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న రాజన్న

సూర్యాపేట : హైదరాబాద్‌లో ఆగస్టు 13న నిర్వహించే పెన్షన్‌దారుల గర్జనను విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ అన్నారు. బుధవారం వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో వీహెచ్‌పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ గడ్డం కాశీం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్, చింత సతీష్, గిద్దె రాజేష్, స్నేహలతచౌదరి, బ్రహ్మచారి, మదనాచారి, సాంబయ్య, సైదులు, సోమయ్యయాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా సీత్లాభవానీ పండుగ


వేడుకల్లో పాల్గొన్న గిరిజన మహిళలు

మద్దిరాల : మండల పరిధిలోని కుక్కడం ఆవాసం లాక్యతండాలో సీత్లాభవానీ పండుగను గిరిజనలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీత్లా భవానీ పాటలు పాడుతూ డప్పుచప్పులతో నృత్యాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో తండావాసులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి కృషి


సంబరాల్లో పాల్గొన్న కళాకారులు, మహిళలు

అర్వపల్లి : మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల సంఘం జిలా అధ్యక్షుడు వెన్నెల నాగరాజు అన్నారు. డీఆర్‌డీఓ అప్పారావు ఆధ్వర్యంలో బుధవారం అర్వపల్లిలో సాంస్కృతిక సారధి కళాకారులు, సంఘబంధం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సాధికారత, ఇతర అంశాలపై కళాకారులు ఆటా-పాటల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంఘబంధం అధ్యక్షురాలు మేకల సునిత, కార్యదర్శి గుడిసె రమణ, కోశాధికారి కె.సుకన్య, వీఓఏ పి.కృష్ణకుమారి, అంగన్‌వాడీ టీచర్ జిల్లా నవనీత, సారధి కళాకారులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

మహిళా శక్తి సంబరాలపై కళాజాత

చివ్వెంల : మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామంలో బుధవారం మహిళా శక్తి సంబరాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. జూలై 9నుంచి 11వతేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘంలో రుణాలు, యూనిట్లు పొందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం సైదయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాండ్యానాయక్ తండాలో మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వడ్డీ రుణాలు పొంది నిర్ణిత సమయంలో తిరిగి చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో మండల మహిళా సంఘం అధ్యక్షురాలు పార్వతి, సీసీలు వెంకన్న, ఉపేందర్, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలి

- ఎస్పీ నరసింహా


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహా

చివ్వెంల : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి బావిభారులుగా ఎదగాలని ఎస్పీ నరసింహ అన్నారు. బుధవారం మండల పరిధిలోని జి.తిర్మలగిరి గ్రామంలో గల ప్రభుత్వ బాలుర పాఠశాలను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలని, మంచిమార్గంలో ముందుకు సాగాలన్నారు. తరగతి గదిని ప్రయోగశాల లాగా మార్చుకోవాలని, భవిష్యత్ తరగతి గదిలోనే ఉంటుందన్నారు. పదోతరగతి విద్యార్థులు బాగా చదవి వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యం కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన వెంట సీఐ రాజశేఖర్, ఎస్ఐ మహేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు

సూర్యాపేట అర్బన్ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడారు. ఆరేళ్లుగా విద్యార్థులకు అందాల్సిన ఉపకార వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఫీజు బకాయిలను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పులుసు శ్రవణ్‌కుమార్, జిల్లా నాయకులు శివ, వేణు, రమేష్, రాంబాబు, అజయ్, నాగరాజు, అరవింద్, శిల్ప, మమత, రమ్య, శ్రావణి ఉన్నారు.

చిన్నారులను ఆదుకుంటాం

ఆత్మకూర్(ఎస్) : తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన చిన్నారులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎంపీడీఓ ఎండీ హసీం అన్నారు. మండల పరిధిలోని గట్టికల్లు గ్రామానికి చెందిన మోరపాక రాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన భార్య లక్ష్మమ్మ గత మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆ దంపతుల కుమారులు అనాథలయ్యారు. ఇటీవల దినపత్రికలు, సామాజిక మాధ్యమాలలో విషయం తెలుసుకున్న కలెక్టర్ చిన్నారులకు కల్పించాల్సిన వసతులపై నివేదిత ఇవ్వాలని ఎంపీడీఓను కోరగా బుధవారం ఆయన గ్రామానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులకు నగదు అందజేసి కలెక్టర్‌కు నివేదిక అందిస్తామన్నారు. ఆయన వెంట సూపరింటెండెంట్ వెంకటాచారి, కార్యదర్శి తదితరులు ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అభివృద్ధి చెందాలి

- ఉద్యాన శాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ బాబు


సమావేశంలో మాట్లాడుతున్న బాబు

చివ్వెంల : ఆయిల్‌పామ్ సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్యానవన శాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ బి.బాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆకునూరి సీతారామరావు ఆయిల్‌పామ్ సాగుపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగు చేసిన నాలుగు సంవత్సరాల నుంచి దిగుబడి ప్రారంభం అవుతుందన్నారు. రైతులకు సేద్యానికి రూ.4200ఎకరాకు నాలుగు సంవత్సరాల పాటు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఒక ఎకరాకు 10టన్నుల దిగుబడి వస్తుందన్నారు. మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా కూరగాయలు, వాణిజ్య పంటలను సాగు చేసుకోవచ్చునన్నారు. ఆసక్తి ఉన్న రైతులు ఉద్యానవన అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ జిల్లా అధికారి తీగల నాగయ్య, అధికారులు స్వాతీ, మహేష్‌కుమార్, పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ మేనేజర్ జె.హరీష్, శశికుమార్, యానాల సుధాకర్, సురేష్, ఏఈఓలు శ్వేత, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతను జీవనశైలిగా అలవర్చుకోవాలి


అవగాహన కల్పిస్తున్న కమిషనర్ హన్మంతరెడ్డి

సూర్యాపేట : పరిశుభ్రత అనేది తాత్కాలిక చర్య కాదని, ప్రజలు దానిని జీవనశైలిగా మార్చుకోవాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్.హన్మంతరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక 34వ వార్డులో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం ముందు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని, దోమలు వృద్ధి చెందే పరిస్థితులకు తావివ్వకూడదన్నారు. అలాగే తాగునీటి ట్యాంకులు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడి, పొడి, హానికరంగా ఉన్న చెత్తనే విడదీసి మున్సిపల్ వాహనాలకు అప్పగించాలన్నారు. వీధుల్లో సంచరించే కుక్కలపై జాగ్రత్తలు తీసుకోవాలని, పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న భవనాల యజమానులు వర్షాకాలంలోపు భవనాలను ఖాళీ చేయాలన్నారు. పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సత్యరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, వార్డు ఆఫీసర్ స్వేచ్ఛ, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, సయ్యద్ సమ్మి, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.